సభ్యులకు మాత్రమే

ECHOES
INDIA

శ్రీ రామచంద్ర మిషన్ ®

మార్చి 2014

సంపుటి 7, సంచిక 2



# పూజ్య లాలాజీ మహారాజ్‌గారి జన్మదిన ఉత్సవాలు – ఫిబ్రవరి 1–4, 2014

## మణపక్కం

ఫిబ్రవరి 2న ఉ|| 7:30 కి మాస్టర్‌గారు సత్సంగ్ నిర్వహించారు. వారు వీల్ చెయిర్‌లో హాల్లోకి రాగానే అక్కడున్న దాదాపు 4000 మంది అభ్యాసీలు అప్రయత్నంగా చప్పట్లు కొట్టసాగారు. సత్సంగ్ తరువాత మాస్టర్‌గారు "ఇప్పుడు, ఇక్కడ" అన్న విషయపు ప్రాధాన్యత తెల్పుతూ ఉపన్యసించారు. మనకు ఉన్న సమయం స్వల్పమని, అభ్యాసీలు ఆ సమయాన్ని వృథాచెయ్యకుండా, తమ రోజువారి సాధన పై ఏకాగ్రచిత్తులై ఉండాలని ఆయన అన్నారు. ఒకప్పుడు ముక్తిని సాధించడానికి వేల సంవత్సరాలు పట్టేది, కానీ సహజమార్గ సాధన ద్వారా ఒక జీవిత కాలంలోనే ముక్తి సాధ్యమవుతున్నది అని వారన్నారు.

సాయంత్రము సత్సంగ్ తరువాత చెన్నైకి చెందిన యువ బృందము సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 4వ తేదీ, వసంత పంచమి రోజున ఉ|| 7:30కి మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు, తరువాత సోదరి మాధురి కృష్ణ ఒక విస్పర్స్ సందేశాన్ని చదివారు. తరువాత సో|| P.R కృష్ణ మాస్టర్ జీవితములోని ముఖ్య ఘటనల గురించి మాట్లాడారు. మాస్టర్ 1964 వసంత పంచమి నాడు అభ్యాసీగా చేరి నేటికి 50 సం|| పూర్తయ్యింది. ఉపన్యాసం తరువాత మాస్టర్ కేక్ కట్ చేశారు. వారు హాల్లో నుండి పెళుతుండగా ఒక రష్యన్ జంట వారి వద్దకు వచ్చి తమ పెళ్ళి జరపమని కోరగా, మాస్టర్ అందుకు అంగీకరించారు. తర్వాత మాస్టర్ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కాంటీన్ ఆరంభించడానికి పెళ్ళారు. ఇదే సమయంలో సో|| గురుప్రీత్ చరణ్ కొన్ని భజనలు పాడారు. కార్యక్రమానికి ముగింపుగా సా|| 6:30 గం||కి సోదరి జయంతి వీణ వాదన తోడుగా సో|| గణేష్ మరియు కుమరన్‌లు పాటలు పాడారు.













## తిరుప్పూర్ – ఫిబ్రవరి 1–4, 2014

చాలా కాలం తర్వాత పూజ్య లాలాజీ మహారాజ్ గారి జన్మదిన ఉత్సవాన్ని అంతర్జాతీయ భండారాగా నిర్వహించారు. ఈ నాలుగు రోజుల భండారా ఫిబ్రవరి 1 నుండి చంద్రమాన పంచాంగము ప్రకారం వసంత పంచమి 4వ తేదీ వరకు జరిగింది. అభ్యాసీలు ఉత్సవానికి ముందుగా ఆ స్థలం తయారీకి, ఉత్సవ సమయంలోనూ, ఆ తరువాత ముగింపు పనులలో సహాయం చేశారు. తిరుప్పూర్‌లో అందరూ ఆశించినట్లుగా ఉన్నత ప్రమాణాలతో ఈ భండారాను నిర్వహించారు. 2వ తేదీకి అభ్యాసీల సంఖ్య 1,500 మంది వాలంటీర్లతో, 1,729 మంది పిల్లలతో కలిపి 16,500 కు చేరుకుంది.

ప్రతిరోజు ఉ|| 6:30 కు, 11:00 కు, సా|| 5:00కు మూడు సత్సంగ్‌లు జరిగేవి. సో|| కమలేష్ సత్సంగ్‌ల తర్వాత ఐదు ఉపన్యాసాలు ఇచ్చారు, మరియు ప్రిఫెక్ట్‌లకు ఒక ఉపన్యాసమిచ్చారు. ఈ ఉపన్యాసాలు అభ్యాసీలు సాధనలో మరింత పురోగమించి లోతైన ధ్యానాన్ని సాధించడానికి, సాధనపట్ల తమకున్న అవగాహనను పెంపొందించుకోవడానికి, ముఖ్యమైన లక్ష్యం పట్ల దృష్టి ఏకాగ్రులవడానికి ఉపయోగపడ్డాయి.

ఉత్సవపు అన్ని సందర్భాలలో మాస్టర్‌గారి ఆధ్యాత్మిక ఉనికిని అందరూ అనుభూతి చెందారు. భౌతికంగా అక్కడ లేనప్పటికీ, 2వ తేదీ సత్సంగ్ తర్వాత చెన్నై నుండి వెబ్ లింక్ ద్వారా వారు అందరితో మాట్లాడారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా సో|| కమలేష్ అందరినీ తమ నడవడికను అక్కడ ఉన్న సూక్ష్మ స్థితికి అనుగుణంగా ఉంచుకోవడానికై ప్రోత్సహించారు. దానితో, సహజసిద్ధమైన క్రమశిక్షణ అక్కడ ఏర్పడింది.

2 వ తేదీ ఉ|| 6:45 సత్సంగ్ తర్వాత సో|| కమలేష్ నాలుగు వివాహాలు జరిపారు, ఫిబ్రవరి 1, 2014 న వచ్చిన విస్పర్స్ సందేశాన్ని చదివారు. కొన్ని కొత్త పుస్తకాలు, ఫోటోల విడుదల ప్రకటనల తర్వాత సో|| గురుప్రీత్, పియూష్‌లు భజనలు ఆలపించారు.

సో|| కమలేష్ తన మొదటి ప్రసంగంలో, మన సంభాషణ, మన మనస్సు యొక్క సమస్థితిని, హృదయపు స్వచ్ఛతను, సౌశీల్యతను ప్రతిబింబించేలా ఉండాలని లాలాజీ గారిచ్చిన 'సంభాషణకు మూలసూత్రాలు' అన్న అంశాన్ని చదివి వినిపించారు.

తరువాతి ఉపన్యాసాలలో, నిర్దేశించిన పద్ధతిలో క్రమబద్ధంగా సాధన చేయవలసిన అవసరాన్ని వారు పునరుద్ఘాటించారు. మన దైనందిన జీవితంలో మనము మాట్లాడే పద్ధతి, తీసుకొనే ఆహారము మొదలైన అంశాలు మన సంస్కారాలని ఎలా ప్రభావితం చేస్తాయో వారు చెప్పారు. ధ్యానం తర్వాత మన అంతః స్థితిని నిశితంగా పరిశీలించడము, దానిని అలాగే నిలుపుకోవలసిన అవసరాన్ని వారు నొక్కి వక్కాణించారు. ముగింపు ఉపన్యాసంలో వారు అందరికీ శుభాకాంక్షలు చెబుతూ, లాలాజీ గారు సత్సంగ్‌ను నిర్వహించడము ప్రారంభించి ఈ సంవత్సరంతో 100 సంవత్సరాలు పూర్తయ్యిందని చెప్పారు. వారు 2వ తేదీన పర్మనెంట్ మెడిటేషన్ హాల్‌లో ప్రశిక్షకులను, CIC, ZIC ల ను ఉద్దేశించి మాట్లాడారు, 3వ తేదీనాడు వాలంటీర్లకు ప్రత్యేకంగా ఒక సత్సంగ్ నిర్వహించారు.

వివిధ అంశాలకు చెందిన అందమైన పోస్టర్లను నిర్వాహకులు కాంపస్ చుట్టూ ఏర్పాటు చేశారు. మెడిటేషన్ హాల్ బయట లాలాజీ గారిపై తయారు చేసిన దృశ్య వివరణ పోస్టర్లని ఏర్పాటు చేశారు. కాంటీన్ మరియు చిల్డ్రన్ సెంటర్ ఎదురుగా సౌశీల్య నిర్మాణము, దశ ఆదేశాలపై మనసుకు హత్తుకునేలా తయారు చేసిన పోస్టర్లని ఏర్పాటు చేశారు. కాటేజీ దగ్గరి స్థలాన్ని నిశ్శబ్ద ప్రదేశముగా కేటాయించి, ఆ ప్రాంతాన్ని నిశ్శబ్దంగా హృదయావలోకనం చేసుకోవడం, ధ్యానం కోసం ఎలా వినియోగించాలో సూచిస్తూ పోస్టర్లని ఏర్పాటు చేశారు.

చిల్డ్రన్ సెంటర్లో పిల్లల్ని టైనీ టాట్స్ (0–6 సం||), లిటిల్ స్టార్స్ (7–12 సం||), యంగ్ అడల్ట్స్ (13–17 సం||) గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూపుకు నియమించబడ్డ వాలంటీర్లు, నైతిక విలువలు, సహజమార్గంపై అవగాహన అన్న విషయాలను పిల్లలకు విశదపరచారు. అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం పిల్లలలోని ప్రతిభను వెలికి తీసి ప్రదర్శించింది.



# మణపక్కం సమాచారాలు

**డిసెంబర్ 2 నుండి 14, 2013**

ప్రిఫెక్ట్‌ల శిక్షణా సదస్సు: గత 'ఎఖోస్' సంచికలో వివరించినట్లుగా, సుమారు ఇరవై మంది అభ్యాసీలు (ప్రిఫెక్ట్ అభ్యర్థులు), ప్రిఫెక్ట్‌లుగా పని చేయడానికి అవసరమైన శిక్షణ కోసం మణపాక్కం ఆశ్రమానికి ఆహ్వానించబడ్డారు. ప్రతి ఉదయం ఈ అభ్యర్థులను పిలిచి మాస్టర్ గారు వారికి సిట్టింగ్ ఇచ్చేవారు. ఒకటి రెండు సార్లు ఆయన వారందరినీ ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కొకరితోనూ ఒకసారి వ్యక్తిగతంగా కలిసి మాట్లాడారు. 'చివరి' సిట్టింగులను నాలుగు రోజుల వ్యవధిలో ఇవ్వాలన్న ప్రణాళిక ఉన్నప్పటికీ, మాస్టర్‌గారు డిసెంబర్ ఆరవతేదీ, శుక్రవారం నాడే అందరికీ చివరి సిట్టింగ్‌లు ఇచ్చారు. దీనితో, ఆయన ఒకదాని తర్వాత ఒకటి, ఇరవై రెండు మందికి చివరి సిట్టింగ్‌లను ఇచ్చారు. అందరి సిట్టింగ్‌లు ముగిసి, ప్రిఫెక్ట్ సర్టిఫికెట్లను అందించిన తర్వాత, మాస్టర్ గారు సంతృప్తిగా ఉండడం కనిపించింది.

**ఆదివారం డిసెంబర్ 15, 2013:** సో.॥ కమలేష్ సత్సంగ్ నిర్వహించి, ఒక చిన్న ప్రసంగాన్ని చేసారు. మాస్టర్ గారు అభ్యాసులను ప్రేమించినప్పుడు, ఆ ప్రేమలో దేని గురించీ ఆశించడం ఉండదనీ, అదే మనమైతే ఎన్నింటినో ఆశిస్తూ ప్రేమిస్తామని, ఆయన అన్నారు.

**స్లీప్ స్పెషలిస్ట్:** 'నిద్ర' విషయంలో విశేషజ్ఞుడైన ఒక అమెరికన్ డాక్టర్‌తో ('స్లీప్ స్పెషలిస్ట్') మాస్టర్ గారు ఒక అరగంట గడిపారు. అతని పని పట్ల మాస్టర్ గారు ఎంతో కుతూహలం చూపారు. శరీరంలో వచ్చే అనేక లోట్ల వల్ల, నిద్రలేమి ఎలా సంభవిస్తుందనే అంశాన్ని గురించి ఆయన మాస్టర్ గారికి వివరించారు. తర్వాత, మాస్టర్ గారు రోజూ కొబ్బరినీళ్ళు తాగాలని ఆయన సూచించారు. దానికి మాస్టర్ గారు చిరునవ్వుతో, 'నాకు కొబ్బరి నీళ్ళంటే ఇష్టం, నాకు నచ్చిన వాటిని సిఫార్సు చేసే డాక్టర్లంటే నాకు ఇష్టం' అంటూ గదిలో ఉన్నవారందరినీ నవ్వించారు.

**శ్రీలంక:** డిసెంబర్ మధ్యరోజుల్లో, మణపాక్కంలో సెమినార్ కోసం వచ్చిన, సుమారు అరవై మంది శ్రీలంక అభ్యాసులు ఆయనను కలవడానికి వచ్చారు. అక్కడ సెంటర్ వృద్ధి చెందుతూ ఉండడం వల్ల తమకింకా ఎక్కువ మంది ప్రశిక్షకులు కావాలని అడిగినప్పుడు, మాస్టర్ గారు దానికి ఎంతో ఆనందపడ్డారు.

**ఎండలో గడిపిన సమయాలు:** మాస్టర్ గారు తరచుగా సూర్యుని ఎండను ఆస్వాదించడానికి, కాటేజ్ ముందో, లేక అప్పుడప్పుడు వెనుక భాగంలోనో కూర్చుంటున్నారు. ఇలా కూర్చునప్పుడు, కొన్ని సార్లు నిశ్శబ్దంగా ఉండడం, మరి కొన్ని సార్లు ఏదో ఒక విషయంపైన చర్చా జరుగుతుంది. మాస్టర్ గారు ఒక సారి దీని గురించి చెప్తూ, "నా చుట్టూ మనుషులు ఉండడం నాకు అవసరం. ఇలా కూర్చోవడం కేవలం సూర్యుని వెలుగు కోసమే కాదు. హృదయం కూడా కావాలి. ఇది సూర్యరశ్మి, మానవ హృదయాలు, సంసిద్ధతల మేళవింపు కోసం" అని అన్నారు.



మాస్టర్ గారికి డిసెంబర్ 22 న, చర్మంపై ఒక చిన్న శస్త్ర చికిత్స ('స్కిన్ గ్రాఫ్టింగ్') జరిగింది. ఇది నయమవడానికి కొన్ని రోజులు పట్టింది.

**క్రిస్ట్‌మస్: బుధవారం డిసెంబర్ 25, 2013:** మాస్టర్ గారు పొద్దున్నే లేచి, ఏడింటికంటే ముందే తయారైపోయారు. ఆయన తాజాగా, ఉల్లాసంగా, సంతోషంగా ఉన్నారు. తమతో ఉన్నవారందరికీ 'క్రిస్మస్' శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సత్సంగ్ నిర్వహించడానికి మెడిటేషన్ హాల్‌కు వెళ్ళాలనుకొన్నప్పటికీ, డాక్టర్ వద్దని సూచించడంతో వెళ్ళలేదు. అల్పాహారం అనంతరం, కాటేజి లోని హాల్లో ఉన్న సుమారు వందమంది అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించారు. మాస్టర్ గారు అందరినీ పలకరించి, 'వినడం, విన్నదాని భావార్థంపై ధ్యానం చేయడం, తర్వాత దాన్ని జీర్ణించుకోవడం' అన్న అంశంపై మాట్లాడారు. అలా చేయనప్పుడు, 'విషయం గురించి కేవలం తెలిసిన వాళ్ళమే అవుతాము తప్ప, మనం విషయం గురించి నిజంగా నేర్చుకోము', అని ఆయన అన్నారు. గంటకు పైగా ఉండిన సత్సంగ్, ఆ తరువాత ఆయన దాదాపు నలభై ఐదు నిమిషాలపాటు ఇచ్చిన ప్రసంగంతో ఆ ఉదయపు కార్యక్రమం ముగిసింది.



## జనవరి 2014

మాస్టర్ గారు జనవరి ఎనిమిదిన సో.॥ కమలేష్ గారి నూతన గృహానికి వెళ్ళారు. అభ్యాసులు దారి పొడవునా నిల్చోగా, సో.॥ కమలేష్ గారు ఆయన వీల్ ఛెయిర్ ను తోసుకుంటూ వెళ్ళారు. మాస్టర్ గారు రిబ్బన్ ను కత్తిరించి లోనికి వెళ్ళి ప్రసాదాన్ని నివేదించారు. సో.॥ కమలేష్, మాస్టర్ గారికి ఇల్లంతా తిప్పి చూపించారు. మాస్టర్ గారు సత్సంగ్ నిర్వహించారు, కానీ సత్సంగ్ మొదలైన ముప్పై అయిదు నిమిషాలకు ఎవరిదో సెల్ ఫోన్ మోగి దాని శబ్దం, అందరి ధ్యానానికి భంగం కలిగించింది. మాస్టర్ గారు వెంటనే సత్సంగ్‌ను ముగించేసారు. ఆయన వ్యాకుల పడి గట్టిగా మందలిస్తూ ప్రసంగించారు. తన పడకగదిలోకి వెళ్ళిన తర్వాత, 'ఇవాళ సత్సంగ్ అద్భుతంగా ఉంది, కానీ సెల్ ఫోన్ మ్రోగడం వల్ల నేను ఆపి వెయ్యాల్సి వచ్చింది' అన్నారు.

continued....







ముందుగా అనుకోకపోయినా, అక్కడకి వెళ్ళిన తర్వాత తన మనసు మార్చుకుని మాస్టర్ గారు సో.॥ కమలేష్ ఇంట్లో కొన్ని రోజులు గడపాలని నిర్ణయించుకున్నారు. ఇంట్లో సూక్ష్మమైన, ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఉంచాల్సిన ఆవశ్యకతను గురించి నొక్కి చెపుతూ, అలా ఉన్నప్పుడు మాస్టర్ గారు అక్కడే ఉంటారని ఆయన చెప్పారు. అక్కడుండగానే మాస్టర్ గారు, 'పిథోరాఘడ్' అభ్యాసులను, 'ఇరాన్' అభ్యాసులను, మరికొంత మందిని కలిసారు. ఆయన ఒకరోజు సాయంత్రం హాల్‌లో కూర్చుని సుమారు వంద వంది అభ్యాసీలతో చక్కటి పరస్పర చర్చను చేసారు.

**జనవరి 14, 2014: పొంగల్**

మాస్టర్ గారు త్వరగా తయారై, తమ గదిలో ఉన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత కాటేజ్ నుండి మెడిటేషన్ హాల్ వరకు దారిలో బారులుతీరి ఉన్న అభ్యాసులందర్నీ ఓపిగ్గా పలకరిస్తూ మెడిటేషన్ హాల్ చేరుకొన్నారు. సత్సంగ్ అయిన తరవాత ఒక భజన ఆలాపింప బడింది. సత్సంగ్ తర్వాత ఆయన చాలా అలసిపోయి ఉన్నప్పటికీ, తన కాటేజి బయటకు వచ్చి ఎండలో కూర్చున్నారు.

'పిథోరాఘడ్' కు చెందిన సుమారు నూటయాభై మంది అభ్యాసులను, ఒమేగా స్కూలులోని సుమారు ఇరవై అయిదు మంది హాస్టల్ పిల్లలను మాస్టర్‌గారి వద్దకు వెళ్ళడానికి అనుమతించారు.

ఆయన అక్కడ కూర్చుని ఉండగా సో.॥లు కృష్ణ, కవ ఎలేష్లతో తిరువళ్ళూరు ఆశ్రమంలో నిర్మించబోయే కాటేజ్‌కి సంబంధించిన రేఖా చిత్రాలను పరిశీలించి, కాసేపు దాని గురించి చర్చించారు.









**జనవరి 15 బుధవారం: తిరువళ్ళూర్ కాటేజ్ భూమి పూజ**

ఉదయం ధ్యానం తరువాత మాస్టర్‌గారు నలతగా ఉండడంతో, డాక్టర్ సూచన మేరకు, అయిష్టంగానే తాము భూమిపూజకోసం తిరువళ్ళూర్ వెళ్ళే ఆలోచనను విరమించుకొన్నారు.

తమ బదులుగా సో॥ కమలేష్ గారిని వెళ్ళి భూమి పూజ చేయమని సూచించారు. తిరిగి వచ్చిన తరువాత కార్యక్రమమం అంతా చక్కగా జరిగిందని, 1500 మంది పైనే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని సో॥ కమలేష్ వివరించారు.

**వారి ఆరోగ్యం**

నెల మధ్య లో మాస్టర్‌గారికి కొద్దిగా జలుబు, దగ్గు వచ్చింది. ఆయన మాట్లాడుతూ "ఆరోగ్యం సరిలేనప్పుడు ఎవ్వరినీ కలవకుండా ఉండడం మంచిది, ఎందుకంటే నావల్ల వారికి అనారోగ్యం కలుగవచ్చు" అన్నారు. ఆయన సమయాన్ని, సంగీతం వింటూ, పుస్తకాలు చదివించుకుంటూ గడిపారు.

**జనవరి 18 – 24 అంతర్జాతీయ స్కాలర్ షిప్ శిక్షణా కార్యక్రమం**

మాస్టర్‌గారు ఆదివారం ఉదయం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నవారిని అందరిని కలిసి సిట్టింగ్ ఇచ్చారు. అనంతరం సుమారు 30 మంది అభ్యాసీలను ప్రశిక్షకులుగా చేయడానికి అవసరమైన తయారీకోసం పనిచేయడానికి ప్రశిక్షకుల్ని నియమించారు. ఆరోగ్యం నలతగా ఉన్నప్పటికీ మాస్టర్‌గారు శుక్రవారానికల్లా పని పూర్తి చేశారు. చివరి సిట్టింగ్ తరువాత కొత్త ప్రశిక్షకులని అందరిని కలిసి వారికి ప్రసాదం, సర్టిఫికెట్లు అందజేశారు.

మాస్టర్‌గారు మాట్లాడుతూ "సిట్టింగ్ జరుగుతున్నంత సేపు జరుగుతున్న పనికి అంతరాయం కలగకూడదని నా దగ్గును ఆపుకున్నాను" అన్నారు.

**ఆదివారం: జనవరి 26, 2014**

పూజ్య గురుదేవులు సో॥ సంస్కృత కన్నన్ గారు భగవద్గీతపై చేసిన ఉపన్యాసం విన్నారు. ఆయన ఆ రోజు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. సాయంత్రం సత్సంగ సమయంలో ఆయన ఆశ్రమమంతా తిరిగారు. 5:45 సమయం లో ఆఫ్రికా నుండి వచ్చిన అభ్యాసీలను కాటేజీ దగ్గర కలిసి కాసేపు ముచ్చటించారు.

**జనవరి 31, 2014 - చైనా నూతన సంవత్సరం**

మాస్టర్‌గారు ఉదయం చాలా త్వరగా నిద్ర లేచారు. ఆ రోజు చాలా ఉత్సాహంగా ఆనందంగా కాటేజి బయట కూర్చున్నారు. చైనా నుండి వచ్చిన అభ్యాసీలు మాస్టర్‌గారికి కానుక ఇచ్చారు. ఆయన వారికి చైనా భాషలో నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

అభ్యాసీలు మూడు బస్సులలో తిరుప్పూర్ ప్రయాణానికి సిద్ధమయ్యారు. మాస్టర్‌గారు ప్రయాణ అవసరాలను చూసుకొనే వారికి అవసరమైన సూచనలు చేశారు. బస్సులన్నీ కలసికట్టుగా వెళ్ళాలని, ఒకదాని దృష్టిలో ఇంకొకటి ఉంటూ ప్రయాణం చేయాలని సూచించారు.

ఉదయం అల్పాహారం తరువాత కెనడా నుండి వచ్చిన అభ్యాసీలని కాటేజి ఆవరణలో ఆయన కలిశారు. కెనడాలో ఆశ్రమం కట్టిన సందర్భంగా వారు తెచ్చిన కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు చెప్పి అందరికి కేక్ పంచిపెట్టారు.





## ఓషియానియ సదస్సు

**జనవరి 7 – 12, 2014 బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, మణపక్కం**

ఓషియానియా సెంటర్ ఆస్ట్రేలియా, ఫిజి, న్యూ కాలెడోనియా మరియు న్యూజిలాండ్ నుండి అభ్యాసీలు వచ్చి జనవరి 7 – 12 వరకు బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలో కలిశారు. ఈ సమావేశం జనవరి 4 – 6 మధ్య జరిగిన ప్రశిక్షకుల సదస్సుతో ప్రారంభమయ్యింది. మాస్టర్‌గారు కాస్త అనారోగ్యంగా ఉన్నప్పటికీ, నలభై మంది ప్రశిక్షకులకోసం సత్సంగ్ నిర్వహించారు. అనంతరం హృదయాలను కదిలించే ప్రసంగం చేశారు. ఆశ్రమ ఆవరణలో ఒక గంటసేపు వారితో గడిపారు. ఆడిటోరియం లో జరిగిన ఈ సదస్సు, పాల్గొన్న ప్రశిక్షకులందరికి ఎంతో విలువైన అవగాహనను కలుగజేసింది.

ఓషియానియా సదస్సు జనవరి 7న ప్రారంభం అయ్యింది. ఈ సదస్సు లో 200 పైగా అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ సదస్సు ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ దేశాల వార్షిక సాధారణ సమావేశం తో ప్రారంభం అయ్యింది. సో॥ కమలేష్ సదస్సుని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సదస్సులో, మధ్యాహ్నం పూట స్వీయావలోకనం, వ్యక్తిగత సిట్టింగ్, పుస్తక పఠనం వంటి కార్యక్రమాలకి కేటాయించారు. యువత ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం పాల్గొన్న వారి అందరి మధ్య బాంధవ్యం పెంచడానికి దోహద పడింది. అనారోగ్య రీత్యా మాస్టర్‌గారు ప్రత్యక్షంగా పాల్గొననప్పటికీ, వారి దృష్టి దేనిపై ఉన్నదన్నది అందరికీ చాలా స్పష్టంగా అవగతం అయ్యింది. అందరూ ఆశ్రమంలో అడుగు పెట్టినప్పటినుండి మాస్టర్‌గారి ప్రేమని, ప్రతి కార్యక్రమంలోనూ గమనాన్ని నిర్దేశించిన వారి అదృశ్యహస్తాన్ని అనుభూతి చెందారు.

10 వ తేదీ సాయంత్రం, సో॥ కమలేష్ యువతను ఉద్దేశించి ప్రసంగించారు. భోజనం చేయడం, నిద్ర పోవడం, సంభాషించడం వంటి సాధారణ దినచర్యలలో కూడా ఆధ్యాత్మిక దృష్టి ఎలా కలిగి ఉండాలో చాలా స్పష్టంగా వివరించారు.

11 వ తేదీ సాయంత్రం ఆరోగ్యం నలతగా ఉన్నప్పటికీ, మాస్టర్‌గారు కాటేజీ ఆవరణలో అభ్యాసీలని కలిసి సత్ప్రవర్తన గురించి మాట్లాడి ఆ తరువాత ఒక అద్భుతమైన సిట్టింగ్ ఇచ్చారు. న్యూజీలాండ్ నుండి వచ్చిన సోదరీమణులు మావొరి భాషలో పాట పాడారు. అనంతరం మాస్టర్‌గారు విశ్రాంతి తీసుకున్నారు. ఆదివారం ఉదయం మాస్టర్‌గారు నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమానికి ఎంతో అద్భుతమయిన ముగింపును ఇచ్చింది. ముగింపు ఉపన్యాసంలో సో॥ కమలేష్ మాట్లాడుతూ, అందరూ వారి వారి స్వస్థలాలకు తిరిగి చేరిన తర్వాత కూడా మాస్టర్‌గారు ప్రసాదించిన స్థితి నిలుపుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం అన్న విషయాల ప్రాముఖ్యతను వివరించారు.



## ఆఫ్రికా సెమినార్; మణపక్కం - జనవరి 2014



"మీరు ఇక్కడ నాతో ఉన్నా లేకున్నా, నేను మీ అందరితోనే ఉన్నాను, ఇది నమ్మండి."

జనవరి 20 నాటికి ఆఫ్రికా సదస్సులో పాల్గొనడానికి బోట్స్వానా, కెమరూన్, ఈజిప్ట్, కెన్యా, మడగాస్కర్, మారిషస్, మొరక్కో, రీయూనియన్, దక్షిణ ఆఫ్రికా, టాంజానియా, ఉగాండా దేశాల నుండి 163 అభ్యాసీలు వచ్చారు. ఈ కార్యక్రమం లో ఉదయం 6:30, 9:00, సా॥ 5:00 గంటలకు సామూహిక సిట్టింగ్, మధ్యాహ్నం వ్యక్తిగత సిట్టింగ్, ఇవి కాకుండా పూజ్య గురుదేవుల ఉపన్యాసాలు, వీడియోల ప్రదర్శన, ప్రశిక్షకుల సదస్సు, కార్యనిర్వాహకుల సదస్సు, మాస్టర్‌గారితో సమావేశం ఈ కార్యక్రమంలో జరిగాయి.

సో॥ రాజేష్ రాథోడ్, సో॥ కమలేష్ కార్యక్రమంలో పాల్గొన్న వారితో మాట్లాడారు. ఇది వారికి మార్గ నిర్దేశనం చేసి స్పష్టతనిచ్చాయి.

ముందు రోజు గురుదేవులు ISAW ని ఉద్దేశించి ఇచ్చిన ప్రసంగాన్ని అభ్యాసీలు చూశారు. తమ ప్రసంగంలో మాస్టర్‌గారు అందరూ "క్రొవ్వొత్తిని వెలిగించే అగ్గిపుల్ల"లాగా మారాలని సూచించారు. వ్యక్తిగతంగా మారి, మనం చేసే పనులతో, మన నడవడికతో ఇతరులలో మార్పు తీసుకురావాలని ఆ ప్రసంగంలో చెప్పారు.

ఈ కార్యక్రమంలో పరస్పర అవగాహన, సత్సంబంధాలు పెంపొందడం కోసం అభ్యాసీలందరిని చిన్న చిన్న గ్రూపులుగా విభజించారు. వ్యక్తిగత పరిచయం తరువాత, అభ్యాసీలందరూ తమ గురించి మూడు సరళమయిన ప్రశ్నలకి సమాధానాలు చెప్పాలని సూచించడం జరిగింది. ఇలా చేయడంతో మానవ సహజమైన స్థాయిలో ఒక ఉద్వేగపూరితమయిన, హృదయాలను స్పృశించే వాతావరణం నెలకొంది. ఆఫ్రికా నుండి వచ్చిన అభ్యాసీల కళ్ళలో మెదిలిన ఆనంద బాష్పాలు అందరి మధ్య ఉన్న అన్యోన్య సంబంధానికి నిదర్శనంగా నిలిచాయి.

మొదటి రోజు క్రొత్త అభ్యాసీలను పూజ్య గురుదేవులకు పరిచయం చేశారు. మరో రోజు ఆయన వారికోసం సత్సంగ్ నిర్వహించారు. ఆదివారం, 26 వ తేదీనాటి సాయంత్రపు సత్సంగ్ తరువాత వారిని మాస్టర్‌గారిని కలవడానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయన ఆఫ్రికా అభ్యాసీలకు ఉన్న కొన్ని భయాందోళనలు నివృత్తి చేశారు.

## పూజ్య లాలాజీ మహారాజ్‌గారి జన్మదిన ఉత్సవాలు - ఇండియా


జోద్‌పూర్


ముంబయి


భిల్వారా


కోల్‌కత్తా


ఒస్మానాబాద్


లక్నో


హుబ్లీ


చిఖలి


వరన్గావ్


గుల్బర్గా

## అఖిల భారత వ్యాసరచన కార్యక్రమము 2013

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఇండియా. భూటాన్ దేశాల ఐక్యరాజ్య సమితి సమాచార విభాగము (UNIC), SRCM సంస్థలు ప్రతి సంవత్సరము వ్యాసరచన కార్యక్రమాన్ని నిర్వహిస్తాయి. 2013 లో ఈ రెండు సంస్థల భాగస్వామ్యము 9 సం॥ పూర్తి చేసుకొంది. మాస్టర్ LMOIS విద్యార్థులకిచ్చిన ఉపన్యాసములోని ఒక సందేశంలోని "హృదయాలను తెరిచినప్పుడే మనస్సులు తెరుచుకుంటాయి" అనే అంశాన్ని కాటగిరీ 1 గా; 9 నుండి 12 వ తరగతి విద్యార్థులకు, హెన్రీ డేవిడ్ థోరీ ఆలోచన రేకెత్తించేలా చెప్పిన మాట "నీవు ఏమి చూశావన్నది ముఖ్యం కాదు, అందులో నీకు ఏమి కనిపించిందన్నదే ప్రధానం" అనే అంశాన్ని కాటగిరీ 2 గా UG, PG విద్యార్థులకు ఇచ్చారు. పాల్గొనేవారు ఈ అంశాల గురించి చర్చించవచ్చు, పరిశోధన చేయవచ్చు కానీ వారు ఈ అంశాలని అవలోకనము చేసుకొని తమ అవగాహనని వ్యక్తపరచాలి. ఈ సంవత్సరం 12,193



శివగంగై


బెవార్


బళ్ళారి


కోల్‌కత్తా


ఔరంగాబాద్



రాంచి

విద్యాసంస్థల నుండి 1,78,589 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రూర్కెలా (జోన్14, ఒరిస్సా) లోని డా॥ A.N. కోస్లా DAV పబ్లిక్ స్కూల్ విద్యార్థిని హర్షిత చారి కాటగిరీ 1 లో మరియు జైపూర్ (జోన్ 7, రాజస్థాన్) లోని జైపురియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ విద్యార్థి అంకుర్ చక్రవర్తి కాటగిరీ 2లో విజేతలుగా నిలిచారు. SRCM, UNIC అధ్యక్షులు సంయుక్తంగా సంతకం చేసిన సర్టిఫికెట్లని వారికి ప్రదానం చేశారు. ఈ ఇద్దరి విజేతల వ్యాసాలను SRCM వెబ్‌సైట్‌లో ప్రచురించారు.

ఈ సంవత్సరం (2013) వ్యాసరచన కార్యక్రమాన్ని SRCM లోని 30 జోన్లలో నిర్వహించారు. వివిధ సెంటర్లలో జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమానికి స్కూల్, జోన్ స్థాయి విజేతలతో పాటు వారి తల్లితండ్రులు అందరూ హాజరయ్యారు. దక్షిణ తమిళనాడు సెంటర్లు (పరమకుడి, కోవిల్‌పట్టి, తిరుప్పూర్, గోపిచెట్టిపాళ్యం, శివగంగై), మహరాష్ట్ర (చిఖలి, అహ్మద్‌నగర్, ముంబయి, ఒస్మానాబాద్, పుణే, పైథాన్, ఔరంగాబాద్), ఉత్తరప్రదేశ్ (బరేలీ, హర్దోయి, మీరట్, మొరాదాబాద్, లక్నో, షాజహాన్‌పూర్), ఉత్తర కర్ణాటక (గుల్బర్గ, హుబ్లి, బసవకళ్యాణ్, బళ్ళారి, బెల్గాం), కేరళ (అళువ, పాలక్కాడ్), రాంచి, ఢిల్లీ, వెస్ట్ బెంగాల్ (సిలిగురి, ఖరగ్‌పూర్, రాణిగంజ్, కోల్‌కత్తా), రాజస్థాన్ (బీవర్, బాలి), ఆంధ్రప్రదేశ్ (కర్నూల్) మరియు పంజాబ్ (జలంధర్) సెంటర్ల నుండి ఈ కార్యక్రమాల నివేదికలు అందాయి.


రాణిగంజ్


కోవిల్‌పట్టి


మొరాదాబాద్


బహెరి


పైథాన్


పలక్కాడ్


పుణే


జైరో


సిలిగురి

# చిన్న పిల్లల కార్యక్రమాలు



### పుల్గావ్ ఆశ్రమం, మహారాష్ట్ర

డిసెంబర్ 25, 2013న 140 మంది పిల్లలకోసం ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు, సాంతాక్లాజ్ వేషధారణలో ఉన్న ఒక అభ్యాసీ పిల్లలకు స్వాగతం పలికారు. మాస్టర్ ఒమేగా విద్యార్థులకిచ్చిన వీడియోతో కార్యక్రమాన్ని ప్రారంభించారు, నైతిక జీవనానికి, సౌశీల్య నిర్మాణానికి అవసరమైన విలువలను గ్రహించేలా పిల్లలను ఆటలలో మరియు సృజనాత్మకతో కూడిన పనులలో నిమగ్నమయ్యేలా చేశారు. తల్లితండ్రుల కోసం ఒక స్వాగత వేదిక (వెల్‌కమ్ డెస్క్) ఏర్పాటు చేశారు. ఇంటి పై కప్పు పై తోటలను ఎలా పెంచుకోవచ్చన్నది నేర్పడంతో ఈ పూర్తిదిన కార్యక్రమము ముగిసింది. పిల్లలు మెరిసిపోతున్న ముఖాలతో, జరగబోయే కార్యక్రమాలలో మళ్ళీ పాల్గొనాలనే ఆత్రుతతో తమ ఇళ్ళకు వెళ్ళారు.

### లూథియానా ఆశ్రమం, పంజాబ్

జనవరి 5న 22 మంది పిల్లలు ఒక తోట పని కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలను మూడు గ్రూపులుగా విభజించి వారికి వ్యాపార దృష్టితో – కృత్రిమ ఎరువులు, క్రిమి సంహార మందులు వాడి పెంచే మొక్కల వల్ల ఆరోగ్యానికి ఎంతటి హాని కలుగుతుందో వివరించారు. పిల్లలు మట్టి కలిపి కుంపట్లలో నింపి విత్తనాలను, వివిధ రకాల మొక్కలను నాటారు. దేనైనా, నేర్చుకొనే గుణాన్ని ఎలా అలవరచుకోవాలి అనే అంశం వాళ్ళ భాషా పరిజ్ఞానానికి మెరుగులు దిద్దింది. "పచ్చదనం ఎందుకు అవసరం" అన్న అంశంపైన పిల్లల అభిప్రాయాలను వ్రాయించే కార్యక్రమం వాళ్ళలో తిరస్కరించు, తిరిగి మళ్ళీ వినియోగించు, మళ్ళీ క్రొత్తగా తయారు చెయ్యి, మితంగా వినియోగించు (5R's- Refuse, Recycle, Recharge, Reuse and Reduce) అనే విషయాల గురించి వ్రాయడానికి ప్రోత్సాహపరిచింది.



### జబల్పూర్ ఆశ్రమం, మధ్యప్రదేశ్

65 మంది పిల్లలు డిసెంబర్ 22 నుండి 25 వరకు జరిగిన శీతాకాల శిబిరం (వింటర్ కాంప్) లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో విలువల ఆధారంగా విద్యాభ్యాసం గురించి తెలియజేయడం కోసం ఈ కార్యక్రమం ఉద్దేశింపబడింది. కొందరు వాలంటీర్లు చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని తయారు చేశారు. ఆటలు, తోటపని, వ్యాయామవ ు, చిత్రలేఖనం, చేతిపనులు, క్విజ్, నీతి కథలు చెప్పడం, ప్రేరణనిచ్చే దృశ్య వివరణలు (ప్రజెంటేషన్స్), సినిమాలు ఈ కార్యక్రమంలో ఉన్నాయి. ఒక అందమైన సాంస్కృతిక కార్యక్రమాన్ని పిల్లలే నిర్వహించారు. ఇవే కాకుండా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు కూడా చేయించారు.

### కోల్‌కత్తా, వెస్ట్ బెంగాల్

BMA కోల్‌కత్తా ఆశ్రమానికి 10 సం॥ పూర్తయిన వేడుకను డిసెంబర్ 29 న సగంపూట ఆటల కార్యక్రమాలతో జరుపుకున్నారు. కార్యక్రమ ఆరంభంలో పిల్లలు గార్డెన్‌లో నృత్య ప్రదర్శన చేశారు. తరువాత పిల్లల వయసు వారిగా, వారికి వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. వీటిలో ఆబ్‌స్టకల్ రేస్, మూడు కాళ్ళ పరుగెత్తే పందెం, మ్యూజికల్ చెయిర్స్ ప్రధాన ఆకర్షణలుగా ఉండినాయి. దశ ఆదేశాలపై నిర్వహించిన ఆట అభ్యాసీలనందరినీ అందులో పాల్గొనేలా ఆకర్షించింది. బహుమతి ప్రదానం, మధ్యాహ్న భోజనంతో ఈ కార్యక్రమం ముగిసింది.










## యువజన కార్యక్రమాలు

### యూత్ మీట్, అళువ, కేరళ

వళియపరంబు, కొడుంగళ్ళూర్, ఎర్నాకుళం, అంబళ్ళూర్, కళడి, త్రిసూర్, పుళని మరియు అళువ సెంటర్ల నుండి వచ్చిన యువ సభ్యులు ఫిబ్రవరి 15, 16న జోనల్ ఆశ్రమంలో సమావేశమయ్యారు. ఇలాంటి సమావేశాల ద్వారా యువత ఏమి ఆశిస్తున్నారో తెలుసుకోవడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. యువతను క్రమమైన పద్ధతిలో సాధన చేయడానికి ప్రేరేపించడం, తద్వారా మిగతా యువతను సహజమార్గం పట్ల ఆకర్షితులయ్యేలా చెయ్యడం, సహజమార్గపు వివిధ అంశాల గురించి సామూహికంగా చర్చించారు. మధ్యాహ్నం "హృదయంతో వినడం" (Listening from the heart) అనే మాస్టర్‌గారి వీడియోను చూశారు – తర్వాత ప్రశ్నోత్తర కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరికి తమ 'ఆత్మ ధర్మం'తో ధ్యానం, సహజమార్గ సాధన ఎలా ముడిపడి ఉన్నాయో సో॥ మోహన్ (ZIC) తన ప్రసంగంలో వివరించారు. అలాగే ఉదయపు చర్చలో వచ్చిన ఎన్నో ప్రశ్నలకు వారు సమాధానమిచ్చారు.

### జోనల్ యూత్ సెమినార్, గౌహతి, అస్సాం

గౌహతి ఆశ్రమంలో జనవరి 11, 12 తేదీలలో 'పరివర్తన' అనే అంశంపై రెసిడెన్షియల్ సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌కు అస్సాం, నాగాలాండ్, మణిపూర్, మేఘాలయ నుండి వచ్చిన 52 మంది అభ్యాసీలు హాజరయ్యారు. అక్కడ జరిగిన సీనియర్ అభ్యాసీల ప్రసంగాలు, గ్రూప్ డిస్కషన్స్ (సామూహిక చర్చలు), ఆత్మావలోకన, ప్రశ్నోత్తర కార్యక్రమం సహజమార్గాన్ని పూరింత బాగా తెలుసుకోవడానికి ఉపయోగపడ్డాయి. సెమినార్ ముగింపుగా తమ అనుభవాల్ని డైరీలో వ్రాయమని ప్రోత్సహించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సమర్థుడైన గురువు అవసరాన్ని తెలిపే ఒక చిన్న వీడియో ప్రదర్శించారు. పాల్గొన్నవారు ఇలాంటి మరిన్ని సెమినార్లలో, CRESTలో జరిగే ప్రోగ్రాంలలో పాల్గొనాలన్న ఆతృత వ్యక్తపరిచారు.

### వదోదర

డిసెంబర్ 29, 2013న దాదాపు 75 మంది యూత్ సభ్యులకు ఎార్షిక సమావేశం జరిగింది. అభ్యాసీ సోదరీలకు 'పని చేసే చోట ఆత్మ రక్షణ', 'ట్రెజర్ హంట్' నిర్వహించారు. తర్వాత campfire (చలి మంట)ను ఏర్పాటు చేశారు, ఇక్కడ ఒక అభ్యాసీ పాడిన పాటల్ని అందరూ ఆనందించారు. రాత్రి 9 గం॥ ప్రార్థనతో ఈ కార్యక్రమం ముగిసింది.

### ఢిల్లీ

జనవరి నెలలో (10–12, 17–19)తేదీలలో వరుసగా రెండు వారాంతాల పాటు గజియాబాద్, నొయిడా, గుర్గావ్ మరియు ఢిల్లీ నుండి వచ్చిన అభ్యాసీలకు R.K. పురం ఆశ్రమంలో వారాంతపు కార్యక్రమం నిర్వహించారు. అభ్యాసీలు సహజమార్గ పద్ధతిని మరింతగా అర్థం చేసుకోవడానికి, వారి వ్యక్తిగత సాధనలో ఉత్సాహాన్ని కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆత్మావలోకనం, అనుభవాల్ని పంచుకోవడం, గ్రూప్ డిస్కషన్స్ – సాధనలోని వివిధ అంశాలపై వారి అవగాహనను పెంచాయి. వారు ఆశ్రమంలో వాలంటరీ వర్క్ చేశారు. సాయంత్రం కొందరు అభ్యాసీలు భజనలు పాడారు, 'ఉపనిషత్ గంగ' లోని ఒక భాగాన్ని కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చూపిన క్రమశిక్షణ, ఉత్సాహం, వాలంటీర్ల చిత్తశుద్ధి అందరి హృదయాలను హత్తుకుంది.



## సహాయ కార్యదర్శి ఈశాన్య భారత పర్యటన వివరాలు

జనవరి 16 నుండి 25 వరకు సో॥ ఏ పి దురై గారు అస్సాం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటించారు. ఆయన 16వ తేదీ ఉదయం గౌహతి చేరుకున్నారు. గౌహతి ఆశ్రమం, తెంగా వ్యాలీ ఉప కేంద్రం, బొండిలా, నాహర్లాగున్, జీరో, పాసిఘాట్, ఉత్తర లఖింపుర్, డిబ్రూగఢ్ కేంద్రాలలో పర్యటించారు. అన్నిచోట్లా అభ్యాసీలతో పరస్పర చర్చా కార్యక్రమాలు, ఓపెన్ హౌస్‌లు నిర్వహించబడ్డాయి.

పర్యటన లో సో॥ ఈశ్వర్ ప్రసాద్ (జోనల్ ఇన్‌చార్జి), అరుణ్ పాఠక్, ధని చంద్ (జోనల్ ఇన్‌చార్జి) మరియు సోదరి జ్యోత్స్న వారితో కలిసి పర్యటించారు. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం అభ్యాసీలను ప్రశిక్షకులను పుజ్య గురు దేవులకు దగ్గరగా తీసుకురావడం. ఈ విషయాన్ని 19న జరిగిన సమావేశంలో కూడా చర్చించారు.

జరిగిన రెండు ప్రశిక్షకుల సమావేశాలలో వారి వ్యక్తిగత సాధన గురించిన అవగాహన, మాస్టర్‌గారితో సంబంధం వంటి విషయాలపైన దృష్టి పెట్టారు. ప్ర్యటిస్తున్న బృంద సభ్యులు గురు దేవులు తమనందరిని కనిపెట్టుకుని ఉన్నారని అన్ని స్థితిగతుల్లోనూ అన్ని విధాలుగా మార్గదర్శనం చేస్తున్నారన్న అనుభూతిని పొందారు.

## యూ – కనెక్ట్ కార్యక్రమమం, జైపూర్ – రాజస్థాన్



విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో సహజ మార్గ పరిచయం ద్వారా యువత లో మార్పు తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. జనవరి 19 నాడు జరిగిన సమావేశం లో మొదటగా 'మలిబ' లో మొదలైన యు–కనెక్ట్ కార్యక్రమం సాధించిన విజయాన్ని అక్కడున్న వాలంటీర్లందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక క్రమ పద్ధతిలో ఎలా నిర్వహించాలో అందరికీ వివరించి చెప్పడం జరిగింది. ఒక అభ్యాసి ఈ కార్యక్రమాన్ని తమ కార్యాలయంలో ప్రారంభిస్తానని చెప్పారు. రాబోయే విద్యా సంవత్సరం లో ఈ కార్యక్రమాన్ని కళాశాలల్లో పరిచయం చేయడానికి వాలంటీర్లకు ఇది ఒక మంచి అనుభవాన్ని ఇస్తుంది.

## జోనల్ సమావేశం, కలకత్తా, పశ్చిమ బెంగాల్

డిసెంబర్ 21 – 22: రెండు రోజుల సమావేశంలో పశ్చిమ బెంగాల్ లోని బండేల్, రాణీగంజ్, ఖరగ్‌పూర్, కృష్ణనగర్, అసన్‌సోల్, చిత్తరంజన్, బర్న్‌పూర్, కూచ్ బెహార్, డార్జిలింగ్ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు అరవై మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బెంగాలీ భాషలో నిర్వహించారు. సాధనలోని వివిధ అంశాలు, దశ నియమాలు వంటి విషయాలమీద ఈ సమావేశం లో దృష్టి సారించారు. ఈ సమావేశం అభ్యాసీల అనేక అనుమానాలను, ఆందోళనలను పోగొట్టడానికి దోహదపడింది. బెంగాలీ అనువాద బృందసభ్యులు అక్కడున్న వారందరితో చర్చించి, తమ అనువాదపు పనులను పూర్తిచేయడానికి ప్రణాళికను సిద్ధం చేసుకొన్నారు. ఈ రెండు రోజుల సమావేశం అందరిలో ఆనందాన్ని, సోదరభావాన్ని నెలకొల్పింది. అందరూ మరింత చైతన్యంతో, ఉత్తేజంతో తిరిగి వెళ్ళారు.






## ఫెసిలిటేటర్ల కోసం కార్యక్రమం – పన్వేల్ ఆశ్రమం – ముంబై

ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ 12 – 16 తేదీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర నుండి యాభై మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారికి జీవితంలో ఒక పరికరంగా ఫెసిలిటేషన్‌ను ఎలా వాడుకోవాలో తెలియజేశారు. ఫెసిలిటేషన్, సోదరభావం వంటి విషయాల మీద జరిగిన ఈ సదస్సు ఆత్మ పరిశీలన, వినడం, హృదయం నుండి మాట్లాడడం ద్వారా ఫెసిలిటేషన్ ఎలా అలవరచుకోవాలో అందరికీ తెలిసింది. సెంటర్ ఇన్‌చార్జ్ గారు తమ ముగింపు ఉపన్యాసంలో గురుదేవులు ప్రసాదించిన ఈ అవకాశాన్ని అందరూ హృదయపూర్వకంగా వినియోగించుకోవాలని సూచించారు.

# కాంతికేంద్రం

## జైరో ఆశ్రమం, అరుణాచల్ ప్రదేశ్





**జైరో** – అరుణాచల్ ప్రదేశ్ లోని సుబాన్సిరి జిల్లాకు ప్రధాన కేంద్రం. ఈ ప్రాంతం ఐదు వేల అడుగుల ఎత్తులో ఉంది. విశాలమైన కొండ ప్రాంతాలు, మనోహరమైన ప్రకృతి దృశ్యాలతో ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర రాజధాని ఇటానగర్ నుండి **జైరో** 180 కిలోమీటర్ల దూరంలో ఉంది. **జైరో** కి దగ్గరలో ఉన్న విమానాశ్రయం 176 కిలోమీటర్ల దూరంలో అస్సాం లోని ఉత్తర లఖింపూర్ జిల్లా, లీలాబారి లో ఉంది. ఇక్కడ వాతావరణం చలికాలంలో విపరీతమైన చలితో, వేసవి కాలంలో సాధారణంగా ఉండే వాతావరణంతో ఉంటుంది. ఇక్కడ జనాభా 25,000 అపతాని తెగకి చెందిన వారు. వీరు సూర్యుడిని, చంద్రుడిని దొన్యి – పోలో పేర్లతో కొలుస్తారు.

1985 సంవత్సరంలో సో॥ కె. యన్. తివారీ గారు ఈ ప్రాంతానికి బదిలీ మీద వచ్చారు. వారు అరుణాచల్ ప్రదేశ్ ఉద్యానవన శాఖలో పనిచేసేవారు. 1986 సెప్టెంబర్ లో ఒక సాయంత్రం నడుస్తూండగా వారికి ఉన్నట్లుండి ధ్యానంలో కూర్చోవాలనిపించింది. వారికి గురుదేవుల మీద ప్రేమకి చిహ్నంగా ఆ ప్రాంతంలో ఆశ్రమం నిర్మించాలని నిశ్చయించుకున్నారు. 1987 లో కొండ పైభాగంలో కంచె వేశారు. తరువాత కాలంలో ఈ ప్రాంతంలో చాలా ప్రార్థనా కేంద్రాలు వెలిశాయి. వారు ఆ కొండ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి సహజ మార్గ సిద్ధాంతాలని వివరించడం ప్రారంభించారు. అక్కడి ప్రజలలోని ఉత్సుకత ని చూసి 1992 నుండి, దగ్గరిలోని ఉత్తర లఖిమ్ పూర్ నుండి ప్రశిక్షకులైన పురుషోత్తం అగర్వాల్ గారిని, తిన్సుకియా నుండి ఈశ్వర్ ప్రసాద్ అగర్వాల్ గారిని, ఈటానగర్ నుండి కె. బి. చక్రబర్తి గారిని అభ్యాసీలకి సహాయపడవలసిందిగా కోరారు.



అభ్యాసీల సంఖ్య పెరగడంతో అక్కడ ఆశ్రమం ఉండాలని సంకల్పించారు. ఆశ్రమం కట్టడానికి నిర్ణయించిన స్థలం 12 సెప్టెంబర్ 1993 శ్రీ రామచంద్ర మిషన్ కి అధికారికంగా బదిలి చేశారు. 4 జులై 1994న పూజ్య గురుదేవులు సో॥ ఈశ్వర్ ప్రసాద్ గారికి అనుమతినిచ్చి ఈ ప్రాంతంలో ఆశ్రమం కట్టడానికి పంపించారు. కొండ ప్రాంతం కావడం వలన అక్కడ ఆశ్రమం కట్టడం ఎంతో ప్రయాసతో కూడుకున్నదైనప్పటికీ, అక్కడి అభ్యాసీల ప్రేమ, సంకల్పం వలన ఆశ్రమం కట్టడం సాధ్యపడింది.

14 సెప్టెంబర్, 1996 నాడు, సో॥ సార్నాద్ గారు (అప్పటి కార్యదర్శి) ఆశ్రమాన్ని ప్రారంభించారు. చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి సుమారు 70 మంది అభ్యాసీలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జులై 2003సంవత్సరం లో సో॥ యు. యస్. బాజ్‌పాయి గారు (కార్యదర్శి) ఈ ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమ స్థలాన్ని మందిర్ సమితి ఇచ్చినప్పటికీ, అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వం 2000 సంవత్సరం లో 1890 చదరపు గజాల స్థలం శ్రీ రామచంద్ర మిషన్‌కు కేటాయించింది.

ఆశ్రమం రెండంతస్థుల భవనంలో కట్టబడింది. క్రింది భాగం 122 చదరపు మీటర్లలో డార్మిటరీగా వాడడానికి, పై అంతస్తులో, 122.38 చదరపు మీటర్లలో ఒక పడక గది, అతిథులకై గది, భోజనాల గది, మాస్టర్‌గారి కోసం స్నానాల గది, వంట గది అనుబంధంగా ఉన్న ఒక గది కట్టబడింది.

ధ్యాన మందిరం 119 చదరపు గజాల స్థలం లో ఇనప రేకుల కప్పుతో, వెదురు కర్రలతో చేయుబడ్డ గోడలతో కట్టబడింది. ప్రస్తుతం ఈ ప్రాంతం లో 80 మంది అభ్యాసీలు ఉన్నారు. ఆదివారం సత్సంగ్‌లో ఇరవై నుండి ఇరవై ఐదు మంది అభ్యాసీలు పాల్గొంటారు. జీరో ఆశ్రమం అరుణాచల్ ప్రదేశ్ వంటి సుదూర ప్రాంతాలలో మిషన్ వ్యాప్తికి దోహదపడుతోంది.

To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2013 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.